ఎల్ ఆర్ఎస్ అర్జీల స్క్రూట్నీ ప్రారంభించాలి

● జోగుళాంబ గద్వాల కలెక్టర్ సంతోష్

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

గద్వాల, ఆగస్టు 6 : జిల్లాలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల స్క్రూట్నీని ప్రారంభించాలని కలెక్టర్ సంతోష్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి గ్రామం, మున్సిపాలిటీకి రెవెన్యూ ఇన్స్పెక్టర్, టౌన్‌ప్లానింగ్ సూపర్‌వైజర్, నీటిపారుదలశాఖ అసిస్టెంట్ ఇంజినీర్లతో ఏర్పాటు చేసిన బృందానికి దరఖాస్తులు చేరుతాయని చెప్పారు. క్షేత్రస్థాయి పరిశీలన బృందాలకు సెంటర్‌ఫర్ గుడ్‌గవర్నెన్స్ ఆధ్వర్యంలో శిక్షణ ఇస్తామని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, అధికారులు, కమిషనర్లు పాల్గొన్నారు.

ఇన్నోవేటర్ పర్ఫాటు చేసుకోవాలి

గద్వాల అర్బన్, ఆగస్టు 6 : ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ప్రతి మండలం నుంచి కనీసం మూడు అవిష్కరణలు నమోదయ్యే విధంగా ఎంఈవోలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ సంతోష్ మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. జిలాలో ఇప్పటి వరకు రెండు దరఖాస్తులు మాత్రమే వచ్చాయని అధికారులు ప్రత్యేక దృష్టి సారించి మండలం నుంచి మూడు ఆవిష్కరణలు వచ్చే విధంగా చూడాలన్నారు.

రూ.500 కోట్లతో నియోజకవర్గ అభివృద్ధి

● స్టడీ మెటీరియల్ అందజేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

విద్యార్థులకు స్టడీ మెటిరియల్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి టౌన్, ఆగస్టు 6 : రూ.500 కోట్లతో నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని హరిజనవాడలో జయశంకర్ సార్ జయంతి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న పదో తరగతి విద్యార్థులకు మంగళవారం స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. తెలుగు, ఇంగ్లిష్ సబ్జెక్టులలో ప్రత్యేకంగా రూపొందించిన మెటిరీయల్‌ను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో పెబ్బేరు, ఖిల్లాఘణపురం, మామిడిమాడ పాఠశాలలతో పాటు హరిజనవాడ పాఠశాలను దత్తత తీసుకున్నట్లు చెప్పారు. ఈ పాఠశాలలను 6 నెలల్లో ఆధునీకరిస్తామని చెప్పారు. జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో సీఎం రేవంత్‌రెడ్డి విద్యనభ్యసించారని, పాఠశాల అభివృద్ధి కోసమే ప్రత్యేకంగా రూ.500 కోట్లతో అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు. అంతకుముందు జయశంకర్ సార్‌కు నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మహేశ్, కౌన్సిలర్లు, జీహెచ్ఎం చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

అన్నదాతల అభివృద్ధే ధ్యేయం

వనపర్తి టౌన్, ఆగస్టు 6 : అన్నదాతల అభివృద్ధే ధ్యేయంగానే పనిచేస్తామని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. గోపాల్‌పేట మండలంలోని గుడిపల్లి ప్రధాన కాల్వను మంగళవారం ఆయన పరిశీలించారు. పొల్కెపహాడ్ , అల్లీపూర్ గ్రామాల ప్రధాన కాల్వల వెంట బైక్‌పై వెళ్లి ప్రధాన గేట్లనుఆ ఆయన పరిశీలించారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ నాయకులు సత్యాశీలారెడ్డి, ఇతర ఇంజనీరింగ్ శాఖ అధికారులు ఉన్నారు.

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ



ఇద్దరు కుమార్తెల చెక్కులు అందుకుంటున్న లబ్ధిదారు లక్ష్మి, మల్లేశ్ దంపతులు

గట్టు, ఆగస్టు 6 : బీఆర్ఎస్ ప్రభుత్వం రూపొందించిన పథకాలు ప్రజలకు కల కాలం గుర్తుంటాయని చెప్పడంతో అతిశయోక్తి లేదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన చాలాకాలం తర్వాత గట్టులో కల్యాణలక్ష్మి చెక్కులను మంగళవారం పంపిణీ చేశారు. మండలంలో మొత్తం 197మందికి ఒక్కొక్కరికి రూ.లక్షా116 విలువ గల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఇదిలా ఉండగా గట్టుకు చెందిన లబ్ధిదారు కుర్వ లక్ష్మి కుటుంబానికి డబుల్ ధమాకా లభించింది. ఆమె ఇద్దరు కుమార్తెలు గంగ, రణితలకు రెండు చెక్కులను అధికారులు అందజేశారు. దీంతో ఆ కుటుంబం సంబురపడింది. ఆడపిల్లల పెండ్లిళ్లకు కేసీఆర్ కల్యాణలక్ష్మి పథకం పెద్ద భరోసా అని అక్కడున్నవారు అనుకోవడం వినిపించింది.

రిజర్వాయర్లు నింపడంలో ప్రభుత్వం విఫలం

గద్వాలటౌన్, ఆగస్టు 6 : జిల్లాలో ఉన్న రిజర్వాయర్లు నింపడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి ఆరోపించారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ శ్రీశైలం, నాగర్జున సాగర్ డ్యాంలు నిండి సముద్రంలోకి నీరు వదులుతున్న పట్టించుకోలేని దుర్భర స్థితిలో పాలకులు ఉండటం దురదృష్టకరమన్నారు. నీళ్లు కోసం ఎదురుచూస్తున్న రైతులకు కన్నీళ్లు తెప్పిస్తున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరచి రిజర్వాయర్లను నింపాలని కోరారు. అలాగే పెండింగ్ పనులపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. సమావేశంలో నాయకులు శివారెడ్డి, రవికుమార్, రామాంజనేయులు, వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రథమ చికిత్స మాత్రమే చేయాలి

గద్వాలటౌన్, ఆగస్టు 6 : ఆర్ఎంపీలు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని అలా కాదని స్థాయికి మించి చికిత్స చేస్తే కఠిన చర్యలు తప్పవని ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో సిద్ధప్ప హెచ్చరించారు. జిల్లా కేంద్రంలోని డీఎంహెచ్‌వో కార్యాలయంలో ఆయన ఆర్ఎంపీలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గోన్‌పాడు గ్రామంలో ఆర్ఎంపీ నరేందర్‌రెడ్డి తన స్థాయికి మించి చికిత్స చేయడంతో రోగులు తీవ్ర అస్వస్థతకు గురి అయ్యారన్నారు. ఈ మేరకు పూర్తి విచారణ చేపట్టిన నివేదికను కలెక్టర్‌కు అందజేసినట్లు తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో డాక్టర్ ఏంజల్, మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్‌సార్ చూపిన బాట ఆదర్శం

● జోగుళాంబ గద్వాల కలెక్టర్ సంతోష్ ● ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి ● నివాళులర్పించిన అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయ, ప్రజా సంఘాల నాయకులు

జోగుళాంబ గద్వాల, వనపర్తి కలెక్టరేట్లలో జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కలెక్టర్లు సంతోష్, ఆదర్శ్ సురభి

గద్వాల, ఆగస్టు 6 : తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ చూపిన బాట అందరికీ ఆదర్శనీయమని ఆయన చూపిన బాటలో నడుచుకోవాలని కలెక్టర్ సంతోష్ అన్నారు. కలెక్టరేట్ ఆవరణలోని బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన జయశంకర్‌సార్ జయంతి వేడుకలకు కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈవో కాంతమ్మ, అధికారులు వీరభద్రప్ప, రమేశ్‌బాబు, సరోజ పాల్గొన్నారు.

సార్ ఆశయాలను కొనసాగిద్దాం

వనపర్తి టౌన్, ఆగస్టు 6 : తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను కొనసాగించి తెలంగాణ ప్రజల అభ్యున్నతికి కృషి చేయాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. ఆచార్య జయశంకర్ జయంతిని పురస్కరించుకొని కలెక్టరేట్‌లో ఎమ్మెల్యే మేఘారెడ్డి, అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్‌తో కలిసి మంగళవారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే బడుగుల జీవితాలు బాగుపడతాయని శ్రమించిన గొప్ప వ్యక్తి జయశంకర్ అని కొనియాడారు. అదేవిధంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తొలిదశ తెలంగాణ ఉద్యమానికి ఊపిరిగా, మలిదశ ఉద్యమానికి దిక్సూచిగా ఆయన నిలబడ్డారని కొనియాడారు.

బంగారు తెలంగాణకు భాగస్వాములమవుదాం..

జయశంకర్ సార్ కలలు కన్నా బంగారు తెలంగాణకు మనపంతుగా భాగస్వాములవుదామని అదనపు ఎస్పీ రామదాస్ తేజావత్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో జయశంకర్ సార్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆయా కార్యాక్రమాల్లో రెవెన్యూ కలెక్టర్ నగేశ్, డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్, డీఎస్పీ వెంకటేశ్వర్‌రావు, సూపరింటెండెంట్ ఇంతియాజ్, సీఐ, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలు, కళాశాలల్లో..

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పీజీ, డిగ్రీ, ఉపాధ్యాయ వృత్తి విద్య కళాశాలు, పాఠశాలల్లో ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో శ్రీనివాసులు, పీజీ కళాశాలలో ప్రిన్సిపాల్ భగవంత్‌రెడ్డి, డిగ్రీ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ రఘునందన్, బీఈడీ వృత్తి విద్య కళాశాల ప్రిన్సిపాల్ ఎస్‌కే వలీ , పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో ఉద్యోగ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదేవిధంగా ప్రజా యుద్ధనౌక గద్దర్ మొదటి వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో ఉద్యోగ, ప్రజా సంఘాల నేతలు గిరిరాజాచారి, దేవన్ననాయుడు, నాగరాజు, గట్టయ్య, శరవంద, పరమేశ్వరాచారి, వెంకట స్వామి, పురుషుల డిగ్రీ కళాశాల అధ్యాపకులు దాంసింగ్, ఉమా, యాదగిరిగౌడ్, రామకృష్ణమూర్తి, ఖాజామొహినుద్దీన్, వృత్తివిద్య కళాశాల అధ్యాపకులు ఉన్నారు.

మల్దకల్ మండలంలో..

మల్దకల్, ఆగస్టు 6 : మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఆంజనేయరెడ్డి, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో.. జెడ్పీ పాఠశాలలో జీహెచ్ఎం సురేశ్, పెద్దొడ్డి పాఠశాలలో హెచ్ఎం వెంకటయ్య, అమరవాయి పాఠశాలో జీహెచ్ఎం నరేశ్, ఆయా జీపీ కార్యాలయాల్లో కార్యదర్శులు జయశంకర్‌సార్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ నర్సన్న, సీనియర్ అసిస్టెంట్ సూర్యప్రకాశ్ రెడ్డి, ఉపాధ్యాయులు రాజేశ్వర్ రెడ్డి, జాకీర్, భాస్కర్, జ్యోతి, గీత, చక్రధర్, నాగరాజు, దస్తగిరి, అలాగే అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

జయశంకర్ పోరాట స్ఫూర్తి ఆదర్శం

గద్వాలటౌన్, ఆగస్టు 6: ప్రొఫెసర్ జయశంకర్ పోరాట స్ఫూర్తి నేటి యువతరం ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉందని ఎంఏఎల్‌డీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కలం దర్‌బాషా అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను జిల్లా కేంద్రంలోని ఎంఏఎల్‌డీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. అలాగే అగ్రహారం వద్ద పీజీ సెంటర్, ప్రియదర్శిని మహిళా డిగ్రీ కళాశాలలో ప్రొఫెసర్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్ కలందర్‌బాషా, వెంకటరెడ్డి, సంపత్‌కుమార్‌లు సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు.

అయిజ మండలంలో..

అయిజ, ఆగస్టు 6: పట్టణంలోని ఎమ్మార్సీ కార్యాలయం ఆవరణలో జయశంకర్ సార్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ .. ప్రత్యేక రాష్ట్రసాధనే జయశంకర్‌సార్ జీవిత లక్ష్యమన్నారు. ఆయన వేసిన ప్రతి అడుగు ఉద్యమం వైపే ఉండేదన్నారు. అలాగే పట్టణంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలు, పాఠశాలల్లో జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పలు ఉపాధ్యాయ, ప్రజాసంఘాల నాయకులు, అఖిలపక్ష కమిటీ నాయకులు పాల్గొన్నారు.

అలంపూర్ మండలంలో..

అలంపూర్, ఆగస్టు 6: తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతిని మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మనోరమ, కమిషనర్ సరస్వతి, ప్రత్యేక అధికారి శ్రీధర్‌రెడ్డి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కొత్తకోట మండలంలో..

కొత్తకోట, ఆగస్టు 6 : ఎంపీడీవో కార్యాలయం వద్ద మంగళవారం జయశంకర్ జయంతి నిర్వహించారు. అలాగే మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ సుకేశిని, కమిషనర్ సూర్యనారాయణ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే గద్దర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ విశ్వేశ్వర్, కౌన్సిలర్లు పద్మాఅయ్యన్న, ఖాజామైనుద్దీన్, రాములుయాదవ్, ఆకుల శ్రీను, ప్రశాంత్, జగన్మోహన్‌రెడ్డి, శ్రీనూజీ, సిబ్బంది పాల్గొన్నారు.

చిన్నంబావి మండలంలో..

చిన్నంబావి, ఆగస్టు 6 : తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి ఎంపీడీవో రమణారావు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీవో రామస్వామి, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పెద్దమందడి మండలంలో..

పెద్దమందడి, ఆగస్టు 6 : ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని ఎంపీడీవో, తాసీల్దార్, గ్రామ పంచాయతీ, వ్యవసాయ కార్యాలయం, జూనియర్ కళాశాల, ప్రభుత్వ పాఠశాలల్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

తెలంగాణ వైతాళికుడికి ఘన నివాళి

ఖిల్లాఘణపురం, ఆగస్టు 6 : మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో సామాజిక కార్యకర్త గోపి ఆధ్వర్యంలో జయంతి నిర్వహించారు. అదేవిధంగా మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, కళాశాల, పాఠశాలల్లో జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ జెడ్పీటీసీ సామ్యనాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాళ్లకృష్ణయ్యలు హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడు వడ్డె భూమయ్య, శ్రీలత, బాల్‌రెడ్డి, వెంకటేశ్, చిన్న ఆంజనేయులుగౌడ్, మల్లేశ్, శంకర్, మన్నెం పాల్గొన్నారు.

నిత్యస్మరనీయుడు జయశంకర్

ఇటిక్యాల, ఆగస్టు 6: తెలంగాణ రాష్ట్ర సాధనకు కార్యదీక్షతో ముందుకు నడిచిన నాయకుడు జయశంకర్‌సార్ నిత్యస్మరనీయుడని తాసీల్దార్ నరేందర్ పేర్కొన్నారు. తాసీల్దార్ కార్యాలయంలో మంగళవారం జయశంకర్‌సార్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి తెలంగాణా రాష్ట్రసాధనకు ఆయన చేసిన కృషిని కొనియాడారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ మనోహర్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఉండవెల్లి మండలంలో..

ఉండవెల్లి, ఆగస్టు 6: తాసీల్దార్ కార్యాలయంలో తాసీల్దార్ సలీమ్‌ద్దీన్ ఆధ్వర్యంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ తాసీల్దార్ వెంకటరమణ, ఆర్ఐ నాగరాజు, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మీరెడ్డి, రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.

ధరూర్ మండలంలో..

ధరూరు, ఆగస్టు 6 : జయశంకర్ సార్ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జీహెచ్ఎం ప్రతాపరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అమరచింత మండలంలో..

అమరచింత, ఆగస్టు 6: తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్ జయంతి వేడుకలను మంగళవారం మండలకేంద్రంలోని తాసీల్దార్, మున్సిపల్, ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కొత్తబస్టాండ్ ఆవరణలో ఉన్న జయశంకర్ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు పూలమాల వేసి జయంతి వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ, తాసీల్దార్ రమేశ్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నూరుల్‌నదీమ్, ఎంపీడీవో శ్రీనివాసులు, బీఆర్ఎస్ నాయకులు చిన్నబాల్‌రాజు ఉన్నారు.

ఎర్రవల్లి చౌరస్తా పదోపటాలంలో..

ఎర్రవల్లి చౌరస్తా, ఆగస్టు 6: ఎర్రవల్లి చౌరస్తాలోని పదోపటాలంలో అదనపు కమాండెంట్ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్ఐలు వెంకటేశ్వర్లు, రాజు, రాజారావు, గోపాల్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పెబ్బేరు మండలంలో ..

పెబ్బేరు, ఆగస్టు 6 : పెబ్బేరులో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రవీంద్ర, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పాన్‌గల్ మండలంలో..

పాన్‌గల్,ఆగస్టు6: తాసీల్దార్ కార్యాలయంలో జయశంకర్ చిత్రపటానికి తాసీల్దార్ శుభాశ్‌నాయుడు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీటీ అశోక్‌నాయుడు, ఆర్ఐలు తిరుపతయ్య, మహేశ్ పాల్గొన్నారు.

అలంపూర్ మున్సిపాలిటీ కార్యాలయంలో..

అయిజ ఎమ్మార్సీలో నివాళులర్పిస్తున్న అఖిలపక్ష కమిటీ నాయకులు

వనపర్తి జిల్లా గ్రంథాలయంలో..

పదోపటాలంలో నివాళులర్పిస్తున్న అధికారులు

ఎడ్యూకేషన్ హబ్‌కు స్థలాలను గుర్తించాలి

● వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి, ఆగస్టు 6(నమస్తే తెలంగాణ) : నియోజకవర్గంలో ఎడ్యూకేషన్ హబ్ ఏర్పాటుకు అనువైన ప్రభుత్వ స్థలం గుర్తించి నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో తాసీల్దార్‌లతో ఎడ్యూకేషన్ హబ్ కోసం స్థల గుర్తింపు, ధరణి పెండింగ్ దరఖాస్తులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఒక్కో మండలంలో 25 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి అప్పగించాల్సిందిగా ఆదేశాలు వచ్చాయన్నారు. అందువల్ల అన్ని మండలాల్లో ప్రభుత్వ భూములు గుర్తించి నివేదిక ఇవ్వాలన్నారు. ధరణి ఫిర్యాదులను 15రోజుల్లో పూర్తిగా పరిష్కరించాలని సూచించారు.

సీఎంఆర్ రైస్ ఇవ్వని మిల్లులపై చర్యలు

ప్రభుత్వం నుంచి ధాన్యం తీసుకుని మిల్లింగ్ చేసి బియ్యం అప్పగించని రైస్ మిల్లులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తాసీల్దార్‌లను ఆదేశించారు. ఫారం 1 నోటీసులు జారీ చేసినప్పటికీ రైస్ మిల్లర్ల నుంచి ఎలాంటి స్పందన లేదన్నారు. రెవెన్యూ రికవరీ యాక్టు ప్రకారం తక్షణమే చర్యలు తీసుకోవాలని చెప్పారు. అలాగే రైస్ మిల్లర్స్ ఆసోయేషన్ సభ్యులతోను సీఎంఆర్ రైస్ అప్పగింతపై కలెక్టర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. జిల్లా నుంచి ప్రతిరోజూ 56 ఏసీకేల ధాన్యం అప్పగించాల్సి ఉందని, కేవలం 6 ఏసీకేల ధాన్యం మాత్రమే వెళ్తుందని, త్వరగా బియ్యం ఇవ్వాలని లేకపోతే మిల్లులపై చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేశ్, ఆర్డీవో పద్మావతి, సివిల్ సప్లై అధికారి శ్రీనాథ్, తాసీల్దార్లు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ నీరు చివరి ఇంటి వరకు వెళ్లాలి

వనపర్తి టౌన్, ఆగస్టు 6 : జిల్లాలో స్వచ్ఛమైన మిషన్ భగీరథ తాగునీరు చివరి ఇంటి వరకు చేరేవిధంగా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉదయం బుగ్గపల్లితండా వద్ద ఉన్న 75ఎంఎల్‌టీ సామర్థ్యంతో నిర్మితమైన నీటి శుద్ధి కేంద్రాన్ని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్‌తో కలిసి పరిశీలించారు. నీరుశుద్ధి చేస్తున్న పనితీరును కలెక్టర్ పరిశీలించి నీటి ఫ్లోరియేషన్ శాతం, పీహెచ్ విలువలను పరిశీలించారు. ఓవర్ హెడ్ ట్యాంక్ నుంచి ఊరి చివరి ఇంటి వరకు శుద్ధజలం వెళ్లాలని, అక్కడ మీటర్ ద్వారా నీటి నాణ్యతను పరిశీలించి స్వచ్ఛ విలువలను రిజిస్టర్‌లో నమోదు చేసేవిధంగా పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కల్పించాలన్నారు. ట్రిట్మెంట్ ప్లాంట్ సందర్శనకు వచ్చే విద్యార్థులకు నీరు ఎలా శుద్ధి అవుతుందని ఇంజినీర్లు ప్రయోగాత్మకంగా చూపించారు. స్వచ్ఛదనం-పచ్చదనంలో భాగంగా అక్కడే మొక్కలు నాటారు. కార్యక్రమంలో మిషన్ భగీరథ ఎస్ఈ వెంకటరమణ, ఈఈ మేఘారెడ్డి, డీఈ ఉన్నారు.

నీటి పంపింగ్ విధానాన్ని వివరిస్తున్న ఇంజినీర్లు

నిలిచిన చెక్కుల పంపిణీ

రాజోళి, ఆగస్టు 6: మండల కేంద్రంలో కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని అధికారులు మంగళవారం వాయిదా వేశారు. మండలంలోని 93 కల్యాణలక్ష్మి, 5 షాదీముబారక్ చెక్కుల లబ్ధిదారులకు మంగళవారం చెక్కులు పంపిణీ చేసేది ఉండగా.. తుమ్మిళ్ల ఎత్తిపోతల వద్ద ఎమ్మెల్యే విజయుడును పోలీసులు అరెస్టు చేశారు. విషయం తెలిసిన తాసీల్దార్ హరికృష్ణ జిల్లా అధికారులకు సమాచారం ఇవ్వడంతో చేసేదిలేక మరోరోజు చెక్కుల పంపిణీ చేస్తామని తెలిపారు. లబ్ధిదారులకు తాసీల్దార్ సర్ధి చెప్పి తమ గ్రామాలకు వెళ్లిపోవాలని.. మళ్లీ చెక్కుల పంపిణీపై సమాచారం అందిస్తామని తెలిపారు.

కొర్రపంట ధ్వంసం

అయిజ, ఆగస్టు 6: పట్టణానికి చెందిన రైతు షమీఉల్లా సమీపంలోని తన పొలంలో కొర్రపంట సాగు చేశాడు. మంగళవారం పొలానికి చేరుకుని పంటను పరిశీలించగా గుర్తు తెలియని దుండగులు కొర్రపంటను కోసి కుప్పులుగా వేశారు. పొలంలో మూడు ప్రదేశాల్లో విచ్చలవిడిగా కోసి పనికిరాకుండా పడేశారని రైతు వాపోయాడు. రూ.1.50లక్షల పెట్టుబడి పెట్టి మూడెకరాల్లో పంటసాగు చేశానని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. ఉద్దేశపూర్వకంగా పంట నాశనం చేశారేమోనని రైతు అనుమానం వ్యక్తం చేశాడు.

బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించాలి

గద్వాలటౌన్, ఆగస్టు 6 : సమిష్టి కృషితోనే బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన సాధ్యమవుతుందని జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి సుధారాణి అన్నారు. జిల్లా కేంద్రంలోని బాలరక్షాభవన్‌లో రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ, సత్యార్థి చిల్డ్రన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో బాలల సంరక్షణ అధికారి నర్సింహ, చిన్నమ్మ, సహదేవుడు, కవిత, జయభారతి, ధనలక్ష్మి పాల్గొన్నారు.

ఏఈవో ఉద్యోగానికి ఎంపిక

రామకృష్ణారెడ్డి

పెబ్బేరు, ఆగస్టు 6 : శ్రీరంగాపురం మండలం నాగసానిపల్లె గ్రామానికి చెందిన బీరం రామకృష్ణారెడ్డి అనే యువకుడు ఇటీవల తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించిన ఫలితాల్లో మున్సిపల్ శాఖలో ఏఈఈ ఉద్యోగం సాధించాడు. తల్లిదండ్రులు కాంతారెడ్డి, అరుణశ్రీ ప్రోత్సాహంతోనే తాను అనుకున్నది సాధించానని ఈ సందర్భంగా ఆయన చెప్పారు. ఉస్మానియా యూనివర్సిటీలో ఎంటెక్ చేస్తూ ఉద్యోగానికి సన్నద్ధమైనట్లు, సివిల్స్ సాధించడమే తన ముందున్న లక్ష్యమని రామకృష్ణారెడ్డి తెలిపారు.

క్షణికావేశంలో నిర్ణయాలు